తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
8 మే 2025
పేజీలు : 10
Follow :



## పోలీస్ జాగిలంతో
# ఆకస్మిక తనిఖీలు



**మక్తల్, మే 07 (జనంసాక్షి)**
మక్తల్ మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని డీఎస్పీ ఎన్ లింగయ్య తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండ మక్తల్ పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ నరేందర్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**కల్వకుర్తి మే 7(జనం సాక్షి)**
మండలంలోని లింగసానిపల్లి, రఘుపతిపేట గ్రామ పంచాయతీలలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గ్రామ పంచాయతీలో త్రాగునీటి సరఫరాను జరుగుతున్న విధానాన్ని ఏఈ మిషన్ భగీరథ సురేష్‌ని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలో పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇప్పటివరకు పనులు ప్రారంభించని లబ్ధిదారులను వెంటనే పనులు ప్రారంభించాలని దానికి సంబంధించి పని ప్రారంభించని లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా ఆర్డీవో ఎస్‌-ఎస్ శ్రీను ని అదేవిధంగా ఎంపీడీవో శ్రీ ఎన్ వెంకట రాములుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి

### గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల్ రూరల్ మే7 జనంసాక్షి :**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందుతూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

గద్వాల్‌లో హైదరాబాద్ లెర్న్ ఓరామ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వం సమ్మర్ క్యాంప్‌ని బుధవారం గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో పుస్తకాలకే పరిమితమైన విద్యార్థులను ఎంతో సంతోష కరంగా ఎన్నో రకాల అంశాలతో వారి నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ క్యాంపు ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ మాట్లాడుతూ గద్వాల్ జిల్లా విద్యార్థులకు మొట్టమొదటిసారిగా రోబోటిక్స్, ఏఐ టెక్నాలజీ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రోగ్రామ్స్‌ని అందించి వారిని కంప్యూటర్ రంగంలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం



**చిన్న శంకరంపేట్ మే 7 (జనం సాక్షి)**
పెహల్గాం ఉగ్రదాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయినా సందర్భంగా చిన్న శంకరం పేట మండల కేంద్రంలో అన్ని పార్టీల ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజు, నాయకులు ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అద్భుత ఫలితాలు.. రావుస్ కళాశాలకే సాధ్యం

- రాష్ట్ర స్థాయిలో కీర్తి చాటిన రావుస్ విద్యార్థులు, అధ్యాపకులు
- ప్రతి సారి ఇంటర్మీడియట్లో ఫలితాల్లో రాష్ట్ర,జిల్లా 1,2 ర్యాంకులు విరిసొంతం





**వనపర్తి బ్యూరో మే 7 జనంసాక్షి**
ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో విద్యారంగ, పరంగా ఎనలేని ప్రాధాన్యత వనపర్తి సంతరించుకుంది. వనపర్తిని పాలించిన పాలకులు, విద్యకు మొదటి ప్రాధాన్య తను కల్పిస్తూ వచ్చారు. అందుకు అణువుగా ఇక్కడ తీర్చిదిద్దారు. కొన్ని సంవత్స రాలుగా విద్యావ్యవస్థలో పెను మార్పులు రావడంతో ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ అదే స్థాయిలో విద్యార్థులకు బోధనలను అందించేందుకు అధ్యా పకులు కృతనిస్టులై వస్తు ఉన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలే అందుకు సాక్ష్యం. వనపర్తి గ్రామీణ ప్రాంత విద్యార్థులు నేడు రాష్ట్ర మొదటి రెండవ ర్యాంకులను సాధించిందంటే అందుకు వారికి బోధించిన అధ్యాపకులకే ఈ కీర్తి తగ్గుతుందని విద్యాభిమానులు అంటున్నారు. రావుస్ కళాశాల కు చెందిన ప్రిన్సిపాల్ ,యాజమాన్య సభ్యులు ఇ. రాం కుమార్, ఎ. శ్రీనివాస్,కె. శ్రీనివాస్, పి. అమరేందర్ రెడ్డి టి.రమేష్ రెడ్డి అధ్యాపకులు ప్రభుత్వ ఉద్యోగం కోసం చాలా కష్టాలను ఎదుర్కొన్నారు. వారి కుటుంబ నేపథ్యం గ్రామీణ ప్రాంతం కావడంతో సరేనా సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులను చవిచూడాల్సి వచ్చింది. ఎలాగో ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా వారువేరువేరు ప్రైవేటు కళాశాలలో అధ్యాపకులుగా వారి ప్రస్థాన్నాన్ని మొదలుపెట్టారు. పట్టుదలకు క్రమశిక్షణకు మారుపేరుగా వారు గ్రామీణ విద్యార్థులకు నాణ్యతో కూడుకున్న, మెరుగైన విద్యను అందించాలని దృడ సంకల్పంతో రావుస్ జూనియర్ కళాశాలను స్థాపించి, అంచెలంచెలుగా నూతన ప్రమాణాలతో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను బోధిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెడుతూ వస్తున్నారు. పేద విద్యార్థులను సైతం అక్కున చేర్చుకొని విజయనందిస్తున్నారు. తక్కువ ఫీజులతో విద్యనందిస్తూ విలువలు కాపాడుతున్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి, వనపర్తి కీర్తిని రావుస్ కళాశాల విద్యార్థులు చాటారు. ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో సందడి మాధవి 994 మార్కులు, కె. హర్షవర్ధన్ 991, బి. గాయత్రి 990, బైపీసీలో వై.మనీషా 990, సీఈసీలో మూలరాళ్ల రవి 929 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో బి. సంతోష్ నాయుడు 468, ఎం.అక్షయ, రిమసా బేగం 467, ఎం.హషితాశ్రీ, రాకేశ్ 466 మార్కులు, బైపీసీలో టి. రాధ, కె.దేవిక 435, గోవిందమ్మ434, గీతాంజలి 433 మార్కులు సాధించారని తెలిపారు. సీఈసీలో ఫరూఖ్ ఖాన్ 483, ఎంఈసీలో అయేషా బేగం 487 మార్కులు సాధించిన విద్యార్థుల ను ప్రిన్సిపాల్ ,యాజమాన్య సభ్యులు ఇ. రాం కుమార్, ఎ. శ్రీనివాలస్,కె. శ్రీనివాస్, పి. అమరేందర్ రెడ్డి టి.రమేష్ రెడ్డి అధ్యపక బృందం అభినందనలు తెలిపారు.



## కేతకీలో జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు

**ఝరాసంగం, మే 7(జనం సాక్షి):**
దక్షిణ కాశీగా విశిష్టత గాంచిన శ్రీ కేతకీ సం గమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ కుటుంబ సమేతంగా పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి వారికి వారిచే ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ చైర్మెన్ చంద్రశేఖర్, ఆలయ ఈవో శివరుద్రప్ప శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి, జ్ఞాపకార్థం స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక ఎస్ఐ నరేష్, సిబ్బంది ఉన్నారు.

## బర్దిపూర్ పీఠాధిపతి అవధూతగిరికి గురుపీఠం ఆహ్వాన పత్రిక అందజేత



**శివ్వంపేట మే 7 జనంసాక్షి:**
బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి అవధూత గిరినీ గూడూరు శ్రీ గురు ఫిఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్ద గౌని శివకుమార్ గౌడ్ బృందం బుధవారం బర్దిపూర్ పీఠాధిపతిని శిఖమణి అవధూతగిరినీ మర్యాదపూర్వకంగా కలిసి జూన్ 5న శ్రీ గురుఫిఠంలో ప్రతిష్టించబోయే దత్తాత్రేయ స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ, యంత్ర ప్రతిష్టకు రావలసిందిగా ఆహ్వాన పత్రికను పీఠాధిపతికి అందజేశారు. అందుకు స్పందించిన పీఠాధిపతి శ్రీ దత్తగిరి ఆశ్రమంలో శిక్షణ పొందిన, పొందుతున్న 70 మంది వేద విద్యార్థులతో కలిసి ప్రతిష్ట వేడుకలకు హాజరవుతానని తెలియజేస్తూ, శివకుమార్ గౌడ్ బృందాన్ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాజ్యం భిక్షపతి, కార్యవర్గ సభ్యులు లికిత, రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బారు అసోసియేషన్ సంఘీభావ ర్యాలీ

**సంగారెడ్డి టౌన్ మే 7 (జనం సాక్షి) :** జమ్ము కాశ్మీర్‌లోని పహాల్గంలో ఉగ్రవాదులు చేసినటువంటి దాడిని ప్రతికారంగా మన భారతదేశ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్మీ జవాన్లు చేసిన ఆపరేషన్ సింధుర్ కార్యక్రమానికి మద్దతుగా సంగారెడ్డి బారు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా పాకిస్తాన్ బుద్ధి తెచ్చుకొని శాంతియుతంగా ఉండాలని అన్నారు. లేదంటే భారత భారత పౌరులు అందరూ పాకిస్తాన్‌పై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని భారతీయులందరూ కలిసి దాడి చేసే పాకిస్తాన్ పూర్తిగా ఒక రోజులోనే నాశనం అవుతుందని అని అన్నారు. అలాగే ఉగ్రవాదుల మద్దతుదారులు కొంతమంది భారతదేశంలో ఉన్నటువంటి వారు ఉన్నపలంగా దేశాన్ని వదిలి వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు బుచ్చయ్య, సుభాష్ చందర్, మాణిక్ రెడ్డి, దత్తాత్రి సీనియర్ న్యాయవాదులు, సంగారెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



"జనం సాక్షి" కథనంతో..

# అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం

**- కుటుంబ సభ్యులకు అప్పగించిన హదునూర్ పోలీసులు**

**న్యాల్ కల్, మే 07, (జనం సాక్షి) :**
ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సమస్యలతో సతమతమై జీవితంపై విరక్తి చెంది ఆరు రోజులుగా అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభించింది. ఈ నెల 7న "ఆరు రోజులుగా అదృశ్యమైన వ్యక్తి".. ప్రచు రించిన "జనం సాక్షి" కథనంతో అదృశ్యమైన వ్యక్తిని ఎట్టకేలకు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, హుమనాపూర్ గ్రామానికి చెందిన కొండ బసవరాజ్ (35) ఎప్రిల్ 30న స్వగృహం నుండి అదృశ్యమయ్యాడు. మే 06 వరకు పలుచోట్ల గాలించిన ఫలితం లేకుండా పోయింది. ఈ నెల 7న "జనం సాక్షి" ప్రచురించిన కథనాన్ని.. కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు, తదితరులు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మండలంలోని గుంజేట్టి గ్రామానికి చెందిన సుభాష్ గత కొంతకాలంగా పటాన్ చెరులో ఆటో తోలుతూ అక్కడే నివాసం ఉంటున్నాడు. మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన సుభాష్ బసవరాజుకు బంధువు."జనం సాక్షి" ప్రచురించిన కథనం.. బసవరాజు అదృశ్యమైన విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో గుంజేటి సుభాష్ తెలుసుకున్నాడు. బుధవారం ఉదయం 11:30 గంటల సమయంలో అదృశ్యమైన వ్యక్తి పటాన్ చెరులోని ఇండియన్ గ్యాస్ వద్ద నిలిచి ఉన్న విషయాన్ని గుర్తించి దగ్గరికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా.. బసవరాజ్ బంధువులైన న్యాల్ కల్ మండలంలోని గుంజేటి గ్రామానికి చెందిన జగన్నాథ్, రుక్మాపూర్ గ్రామానికి చెందిన వీరేందర్ లు ద్విచక్ర



వాహనంపై హుటాహుటిన పటాన్ చెరువు చేరుకున్నారు. అనంతరం అదృశ్యమైన వ్యక్తి భార్య, బంధువులు మరో వాహనంపై పటాన్చె రువుకు చేరుకున్నారు. అనంతరం బసవరాజును స్థానిక హద్దునూరు పోలీసులకు అప్పగించారు. ఎస్సై చెల్లా రాజశేఖర్ బసవరాజుకు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి భార్యకు అప్పగించారు. ఆరు రోజులుగా అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు ఊపిరి పీల్చుకున్నారు.

## యువ వికాసం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

**చారకొండ, మే 7 (జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం కోసందరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు బుధవారం అధికారులు మండల కేంద్రంలో రైతు వేదికలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇస్సాక్ హుస్సేన్ మాట్లాడుతూ ఎస్సీ అభ్యర్థులు 104 మంది దరఖాస్తు చేసుకోగా 37 మంది, మైనార్టీ అభ్యర్థులు 61 మంది దరఖాస్తు చేసుకోగా 34 మంది ఇంటర్వ్యూ లకు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చారకొండ , జూపల్లి బ్యాంక్



మేనేజర్లు నరసింహ, శివప్రసాద్, ఏపీఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను తగలబెట్టిన దుండగులు

**మల్దకల్ మే 7(జనంసాక్షి) :**
మండలంలోని విఠలాపురం గ్రామంలో టైలర్ అనంద్ కు చేందిన పోలం దగ్గర ఉన్న సోంత ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి గుర్తు తేలియని వ్యక్తులు నిప్పు పెట్టినారు.ఈ ఘటనలో ట్రాక్టర్ పూర్తిగా కాలిపోయినదని రైతు టైలర్ అనంద్ తేలిపారు. రైతు మాట్లాడుతూ విషయంను చరవాణి ద్వారా మల్దకల్ ఎస్ఐకి సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు.

## రోహింగ్యాలను తరిమికొట్టండి

**కాజీపేట రాజేందర్**



**కొడిపల్లి మే 7, (జనంసాక్షి)**
మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రంజిత్ రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్,కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజిపేట రాజేందర్‌లు మాట్లాడుతూ గ్రామలలో, మండలాల్లో పట్టణ కేంద్రాలలో, అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయు లను బంగ్లాదేశ్, రోహింగ్యాలను గుర్తించి వారిని వారి దేశాలకి పంపించే విధంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్తాన్ కుక్కలు మన దేశంలోకి చొరబడి ఉన్నారు. వారిని గుర్తించి మన దేశం నుండి తరిమికొట్టే వరకు ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యత తీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ ఉపాధ్యక్షుడు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజిపేట రాజేందర్, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్య అశోక్, మండల ప్రధాన కార్యదర్శి దుంపల లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు చిలిపి చెడ్ రాజాగౌడ్, వనమాల రాజు, దేవులపల్లి కిష్టయ్య, ప్రవీణ్, రాజు, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు బాల్ లింగం యాదవ్, బూరుగడ్డ మాజీ ఉప సర్పంచ్ శేకులు యాదవ్, బిజెపి నాయకులు కొండల్, కర్రోల్ల ముకేష్, కర్రోల్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.



## వనదుర్గమ్మ సన్నిధిలో పీఠాధిపతి



**పాపన్నపేట, మే 07 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం బుధవారం నాడు మహా మండలేశ్వర పీఠం,సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వరా నందగిరి మహారాజ్ అమ్మవారిని దర్శించుకు న్నారు. మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**హుస్నాబాద్, మే 07 (జనంసాక్షి) :** హుస్నాబాద్ పాలకేంద్రంలో బుధవారం ఏఈఓ వెంకట్ శివరామ్ రైతులకు రైతు గుర్తింపు కార్డు ప్రక్రి యపై అవగాహన కల్పించారు. రైతులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చెసుకోవ లన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారన్నారు. పాల కేంద్రం డైరెక్టర్‌లు గురాల సంజీవ రెడ్డి, కాశబోయిన మల్లేశం,మాజీ కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణు యాదవ్,రైతులు పాల్గొన్నారు.



## విలేకరులపై దాడి బాధాకరం

**- టీయూడబ్ల్యూజే జిల్లా జైయింట్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్**

**చిన్నశంకరంపేట మే 7 (జనం సాక్షి)**
వార్త సేకరణకు వెల్లిన విలేకరులపై దాడి బాధాకర మని టియు డబ్ల్యూజే జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఇటీవల మండలం లోని అగ్రహారం గ్రామంలో నవవధువు ఆత్మహత్య ఘటనతో వార్త సేకరణకు వెల్లిన ఆంజనేయులు గౌడ్, యాదగిరి తదితర విలేకరులపై శేరిల్లా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దాడులకు పాల్పడి గాయపరిచారు. వార్త సేకరణకు వెల్లిన విలేకరులపై దాడిని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ, దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జర్నలిస్టు యూనియన్ సంఘం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# ఘనంగా వరల్డ్ అథ్లెటిక్స్ డే వేడుకలు



**కల్వకుర్తి మే 7(జనం సాక్షి)**
ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో జిల్లాస్థాయి కిడ్స్ అథ్లెటిక్స్ పోటీలను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నేడు నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ దినోత్సవ వేడుకలలో భాగంగా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిడ్స్ డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్ సెలక్షన్స్ కిముఖ్యఅతిథిగా కల్వకుర్తి జిల్లా జడ్జ్ కేశపాగ చంద్రశేఖర్ విచ్చేసి జిలా స్థాయి ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపుగా 250 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో క్రీడాకారులకు 4 నుంచి 7 సంవత్సరాల వయస్సు, 8 నుంచి 11 సంవత్సరాల వయస్సు , 12 నుంచి 14 సంవత్సరాల వయో విభాగాల్లో 18 క్రీడాంశాలను నిర్వహించడం జరిగిందన్నారు. నిర్వహించిన క్రీడాంశాలులెమన్ అండ్ స్పూన్ రిలే,బుక్ బ్యాలెన్సింగ్ ఆన్ హెడ్ రిలే,బాల్ పాస్ ఓవర్ అండ్ అండర్ రిలే, సాక్ రిలే, డ్రెస్ అప్ రిలే,వాటర్ స్ప్లాష్ రిలే,ట్రెజర్ హంట్ రిలే,పజిల్ రిలే,బ్రాడ్ జంప్ రిలే,ఓవర్ హెడ్ బ్యాక్వర్డ్ త్రో రిలే,అండర్ హ్యాండ్ ఫార్వర్డ్ త్రో రిలే,స్ప్రింట్ అండ్ హర్డిల్స్,స్టాండింగ్ ట్రిపుల్ జంప్ రిలే ,స్ప్రింట్ రిలే ,ఫార్ములా వన్ రిలే, వాక్ రిలే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అంజయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెన్న చర్ల యాదయ్య గౌడ్, వీరితో పాటు భీమయ్య ప్రసాద్, కానుగుల పాండు, ఊడుగుండ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో పెహల్గమ్ మృతుల ఆత్మకు శాంతి

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్**

**వనపర్తి బ్యూరో మే07 జనంసాక్షి**



పాకిస్తాన్ పాలిట కాశ్మీర్ లోని లక్ష్యా లను లక్ష్య ంగా చేసుకొని, భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టి పేహ ల్గామ్‌లో ఉగ్రవా దుల చేతుల్లో మృతి చెందిన 26 మంది భారతీయుల ప్రాణాలు బలి తీసుకున్న, పాకిస్తాన్ ఉగ్రవాద కుక్కలకు భారత సైన్యం సరియైన దీటైన సమాధానం చెప్పిందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ అన్నారు. భారత సైన్యం వెనకన ప్రతి భారతీయ పౌరుడు బాసటగా భరోసగా ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని మును రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా భారత సైన్యంతో పాటు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హెూంశాఖ మంత్రి అమిత్ షాతో పాటు భారతీయులం దరికీ భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతు న్నామని ఇలాంటి ఆపరేషన్ దాడులు మరిన్ని చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజల్లో ధైర్యాన్ని నింపింది

**తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్**

**సంగారెడ్డి మే 7 (జనం సాక్షి)**



ఆపరేషన్ సిందూర్ దేశప్రజల్లో ధైర్యాన్ని నింపి ందని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ అన్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో బుధవారం ఆయన మాట్లాడుతూ...ఆపరేషన్ సిందూర్‌తో భారత్ సైనికులు పాకిస్థాన్‌లో ప్రవేశించి పహాల్గాం దాడికి కారణమైన ఉగ్రవాదుల స్థావరాలపై మిస్సెల్స్‌తో దాడిచేసి హతమార్చ డం ప్రతి భారతీయుడికి ధైర్యం పెంచిందన న్నారు. ప్రతి భారతీయుడు,ప్రధాని మోడీకి అండగా నిలవాలని, భారత సైనికులకు అభినందనలు తెలపాలని ఆయన అన్నారు.

## వైభవంగా కన్యకాపరమేశ్వరి దేవి జన్మదిన మహెూత్సవ వేడుకలు

**- కన్యక పరమేశ్వరి దేవాలయ చైర్మన్ ట్రస్ట్ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు**

**కల్వకుర్తి మే 7 (జనం సాక్షి)**
కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వైశాఖ శుద్ధ దశమి రోజున వైభవంగా వాసవి మాత జన్మదినోత్సవ వేడుకలు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి అభిషేకాలు, పూజలు గీతా వాసవి మాత పారాయణం హనుమాన్ చాలీసా పారాయణము, అమ్మవారి పల్లకి సేవ, మహిళలచే సామూహిక కుంకుమార్చన అమ్మవారి డోలరహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలలు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. అనంతరం మంగళహారతి



అనంతరం తీర్థ ప్రసాదాలు బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ, మండల సంఘం నాయకులు అనుబంధ సంఘాలు వాసవి క్లబ్,ఆవోప, మహిళా సంఘం నాయకులు, నాయకురాలు,మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**మక్తల్, మే 07 (జనంసాక్షి) :** వరల్డ్ కిడ్స్ అథ్లెటిక్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీలలో నర్వ మండలం రాయికోడు గ్రామానికి చెందిన యం. ఆద్య, యం.హర్షిత్ గౌతమ్ లు విజయం సాధించారు. 4 నుండి 7 ఏడు సంవత్సరాల విభాగంలో నిర్వహించిన లెమన్ అండ్ స్పూన్ రేస్ గేమ్ లో యం. ఆధ్య గెలుపొంది మొదటి బహుమతి సాధించగా, అదే విభాగంలో హర్డిల్ రేస్ గేమ్ లో యం.హర్షిత్ గౌతమ్ గెలుపొంది మొదటి బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆటల పట్ల ఆసక్తిని పెంచి భవిష్యత్తులో




వారి అథ్లెటిక్ నైపుణ్యాలను పెంపొందించుకొని క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సాహం అందించడం కోసం వరల్డ్ కిడ్స్ అథ్లెటిక్స్ డే ను నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆట పోటీల్లో పాల్గొని గెలుపొందిన చిన్నారులను అభినందించి వారికి మెడల్స్ అందజేశారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**- బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మద్రాస్ శివ యాదవ్**

**వెల్దండ మే 07 (జనంసాక్షి)**
అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మద్రాస్ శివ యాదవ్ అన్నారు. బుధవారం నాడు మండలంలోని చెదురుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ యువ నాయకులు మద్రాస్ శివ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే ఇందిరమ్మ ఇండ్లు ఉన్నవాళ్లకే కేటాయిస్తున్నారని, పేదవాళ్లను పట్టించుకోవడం లేదు స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



చేయాలని కోరారు. లేనిచో చేస్తానికి ఎలక్షన్లో తగిన గుణపాఠం స్థానిక ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు విలేకరుల సమావేశంలో హెచ్చరించారు.



## ప్రభుత్వ పథకాలపై అవగాహన

**వీపనగండ్ల, మే 7 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారుల బృందం ప్రజలకు ప్రభుత్వ పథకాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక అధ్యక్షుడు బోనాసి రాజు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు రాజు యువ వికాసం, ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు పరుస్తున్న విధానం గురించి తమ ఆటపాటలతో వివరించారు. యువత డ్రగ్స్ గంజాయి వంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా కళాకారులు తమ ఆట, పాటల ద్వారా సందేశాలు ఇచ్చారు. ప్రజలు పరిశుభ్రత, పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన దోమలను నివారించి ఆరోగ్యాన్ని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ శిల్ప,కళాకారులు ఎస్. నరసింహ, దయ్యపు.కృష్ణయ్య, ఎస్. శ్రీనివాసులు, ఎన్ సువర్ణ, ఎం రాధా పాల్గొన్నారు.

## సైబర్ నేరగాల పట్ల అప్రమత్తం : ఎస్ఐ కురుమూర్తి



**వెల్దండ మే 07 (జనంసాక్షి) :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వందేమాతరం ఫౌండేషన్ శృతిలయ కల్చరల్ అకాడమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ఎస్సై కురుమూర్తి సందర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు సైబర్ నేరగాల పట్ల, మోస పూరితమైన ప్రకటనల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. జోనల్ ఇన్చార్జి శ్రీరామ్, మండల ఇన్చార్జి మల్లేష్ బ్రాంచ్ ఇన్చార్జిలో శ్రీకళ రవళి, కోఆర్డినేటర్స్ పావని ప్రేమలత మహేశ్వరి పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవం

**మక్తల్, మే 07 (జనంసాక్షి)**
నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ అథ్లెటిక్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో సాయి జ్యోతి ఉన్నత పాఠశాల నుంచి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ యువతి యువకుల్లో, పిల్లల్లో, ప్రజలలో అవగాహన కల్పించారు. ఈ ర్యాలీని జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరము అంబేద్కర్ చౌరస్తాలో బి. గోపాలం మాట్లాడారు. బాలబాలికలు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల కొరకు పూర్తి సహకారం అందిస్తానని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిక్షణ నిచ్చే కోచ్లు ఎన్. రాఘవేందర్, ఎస్.రమేష్ కుమార్, భీమిరెడ్డి, జాతీయస్థాయి క్రీడాకారులు మధుప్రియ, మహేశ్వరి, గౌతమ్, వెంకటేష్, సమత, అంజలి, బాలబాలికలు పాల్గొన్నారు.





## లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ఎండోమెంట్ ఏసీ ప్రత్యేక పూజలు

**శివ్వంపేట మే 7 జనంసాక్షి:** మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వామివారిని దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ కృష్ణావేణి దంపతులు బుధవారం దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ జిల్లా పరిశీలకులు రంగారావు, ఈవో శశిధర్, సీనియర్ అసిస్టెంట్ నరసింహారెడ్డి, ఆలయ పూజారి ధనుంజయ శర్మ, అర్చకులు విద్యాకర్ చారి లతో పాటు శివకేశవ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- యస్ఐ భాగ్య లక్ష్మిరెడ్డి



**మక్తల్, మే 07 (జనంసాక్షి) :** విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యస్ఐ భాగ్య లక్ష్మిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వేసవి శిక్షణ లో భాగంగాపోలీసు వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి జీవితాన్ని గడపాలని, చదువుతోపాటు అన్ని రంగాలలో కూడా ముందు రావాలని సూచించారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి వేసవి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి విద్యార్థి పైన ఉందన్నారు. జీవన నైపుణ్యాల వెలికి తీయడానికి ఈ సమ్మర్ క్యాంప్ ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎంఈఓ అనిల్ గౌడ్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నాగేశ్వరయ్య, ఉపాధ్యాయులు నాగార్జున, రత్న వీణ, పరంజ్యోతి, హేమా కుమారి, జయపాల్, కురుమయ్య, తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సికింద్లాపూర్ హుండీ లెక్కింపు

**శివ్వంపేట మే 7 జనంసాక్షి:** మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో భక్తులకు స్వయంభూగా దర్శనం ఇస్తున్న శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవస్థానం 5 నెలల హుండీని బుధవారం లెక్కించారు. ఉమ్మడి జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా పరిశీలకులు వి. రంగారావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి శశిధర్, పోలీసు సిబ్బంది, ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో హుండీని లెక్కించగా రూ.4 లక్షల 14 వేల 833 రూపాయల ఆదాయం వచ్చిందని, ఈ ఆదాయన్ని ఆలయ అభివృద్ధి కోసం వినియోగిస్తామని ఆలయ కార్యనిర్వాహణ అధికారి తెలిపారు. ఈ హుండీ లెక్కింపుల్లో ఆలయ ప్రధాన పూజారి ధనుంజయ శర్మ, అర్చకుడు విద్యాకర్ చారి, ఆలయ సహాయకులు నరసింహారెడ్డి, పోలీస్ సిబ్బంది, హైద్రాబాద్ కు చెందిన శివ కేశవ సేవ సమితి స్వచ్ఛంద సంస్థ భక్తులు, ఎన్. సత్తయ్య, చేగూరి వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ రామారం నర్సింలు, చేగూరి కుమార్లతో పాటు సాధారణ భక్తులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 16 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరణ

**ఆర్డీవో జయచంద్ర రెడ్డి**

**తూప్రాన్ మే 7 (జనం సాక్షి):** తూప్రాన్ మండలంలో మొత్తం 11 కొనుగోళ్ళు కేంద్రాలు ఉండగా దీంట్లో 15642 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం ఆర్డిఓ మాట్లాడుతూ మనోహరాబాద్ మండలంలో 3 కొనుగోళ్ళు కేంద్రాలు ఉండగా పోతారం పర్కిబండ గ్రామాలలో ఇంకా వరి కోత కానందున కేవలం దండుపల్లి లోని కొనుగోలు కేంద్రం లో 2988 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, తూప్రాన్ మండలంలో మొత్తం 11 కొనుగోళ్ళు కేంద్రాలలో 100 హమాలీలు ఉండగా మనోహరబాద్ మండలం దండుపల్లీ కొనుగోలు కేంద్రంలో 14 మంది హమలీలు పని చేస్తున్నారని తెలిపారు.



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ధాన్యం కొనుగోళ్ళు అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి, ధాన్యాన్ని లారీలో లోడ్ చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఎటువంటి జాప్యం లేకుండా ట్రక్ షీట్‌ను రైస్ మిల్లర్లకు అప్పగించాలని అన్నారు. కాంట చేసేటప్పుడు ఎలాంటి తప్పులు జర గకుండా చూడాలని సీఈఓ, ఏ వీ ఎ ం ల క ం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రైవేటీకరణను విరమించుకోవాలి

**సిఐటియు నేతల డిమాండ్**

**జడ్చర్ల, మే 7 (జనం సాక్షి):** భారతీయ రైల్వే ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో జడ్చర్ల రైల్వే స్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశాలు సంపద దోచు పెట్టేందుకు కుట్ర చేస్తుందని, ఇందులో భాగంగానే రైల్వేను ప్రైవేటీకరణకు చూస్తుందని వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, రైళ్లలో మెరుగైన సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని రైళ్లను పెంచి రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కమర్ అలీ, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఎండి మున్నాభాయ్, కృష్ణ, మహేష్, సాగర్, పుల్లయ్య, రామ్ సింగ్, విజయేంద్ర యాదవ్, సురేంద్ర సింగ్, ధర్మేంద్ర యాదవ్, సుఖదేవ్, భరత్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి



**తూప్రాన్ మే7 (జనం సాక్షి):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వకవి రవీంద్ర నాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు, అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను తూప్రాన్‌లోని శివ శివాని పంక్షన్ హల్‌లో బుధవారం ఠాగూర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాటాడుతూ రవీంద్ర నాథ్ ఠాగూర్ బెంగాలీ బహుముఖ ప్రజ్ఞాశాలి, కవి, రచయిత, నాటక రచయిత, స్వరకర్త, తత్వవేత్త, సామాజిక సంస్కర్త బెంగాల్ పునరుజ్జీవనోద్యమ నాయకుడని అన్నారు.

ఠాగూర్ యువసేన అధ్యక్షుడు చిన్నింగ్ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతా రామరాజు సేవలు చిరస్మరణీయమని అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గైనిభైటి భాస్కర్ గౌడ్, శివ, హుస్సేన్, నాగరాజు, మోటార్ మెకానిక్ రవి, వంగ భాస్కర్ రెడ్డి క్యాటరింగ్, సి.అర్.హనీష్ వర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**హుస్నాబాద్, మే 07(జనంసాక్షి) :** హుస్నాబాద్ పాలకేంద్రంలో బుధవారం రోజున ఏఈఓ వెంకట్ శివరామ్ రైతులకు రైతు గుర్తింపు కార్డు పక్రియ పై అవగాహన కల్పించారు. రైతులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారన్నారు. ఈ కార్యమంలో పాల కేంద్రం డైరెక్టర్‌లు గురాల సంజీవ రెడ్డి, కాశబోయిన



మల్లేశం,మాజీ కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణు యాదవ్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందంజ

**- ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కొడిప్యాక నారాయణ గుప్తా**

**తూప్రాన్ మే 7 (జనం సాక్షి):** వాసవి మాత ఆశీస్సులతో ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొడిప్యాక నారాయణ గుప్తా అన్నారు. బుధవారం తూప్రాన్ ఆర్యవైశ్య సంఘంలో వాసవి మాత జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వాసవి మాత ఆర్యవైశ్యుల కుల దేవత అని కొనియాడారు. వాసవి మాత జయంతి వేడుకలు తూప్రాన్లు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు స్థానిక శివాలయం నుండి ఐవిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కో డిపాక నారాయణ గుప్తా ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్తా ఐవిఎఫ్ మండల అధ్యక్షులు కోడి ప్యాక నాగరాజు గుప్తా ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షులు ఉప్పల అశోక్ గుప్త పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరి శ్రీనివాస్ గుప్తా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గబ్బుల సంతోష ఆధ్వర్యంలో 108 కలశాలతో వాసవి మాత విగ్రహంతో భా జ భజంత్రీలతో భజన గీతాలతో ఊరేగింపుగా ఆర్యస సంఘం భవనం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం వేద పండితులు ఉదయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో కలిశాలకు ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం 108 కళాశాలతో వాసవి మాతకు అభిషేకం నిర్వహించారు. పూజ ముగిసిన అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్నప్రసాదాన్ని అందజేశారు. కుమార్, బాలేష్, నాగరాజు, సంధ్య, నీలిమ, అరుణ, అన్నపూర్ణ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.







# ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి**



**కొల్చారం, మే 7 (జనం సాక్షి):**
రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు. ఇట్టి కార్యక్రమం బుధవారం సంగాయిపేట, ఎనగండ్ల, కొంగోడు, తుక్కాపూర్, పైతర గ్రామాలలో చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిన్నశంకరంపేట మే 7 (జనం సాక్షి) :**
చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామంలో చౌటకూరి బాలమణి అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు రూ. 5000వేల రూపాయలను ఆర్థిక సాయం బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ బందెల ప్రభాకర్ బాధిత కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం సురేష్, చౌటకూరి శ్యామ్, చౌటకూరి సిద్ధిరాములు, మోతిరాం, నాగేష్, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బందెల సుధాకర్ పాల్గొన్నారు.

## గంగమ్మ గుడికి భూమి పూజ

**- హాజరైనశ్రీ శ్రీ సద్గురు సారేశ్వర స్వామి**

**చిన్న శంకరం పేట మే 7 (జనం సాక్షి)**
మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో గంగమ్మ గుడి నిర్మాణానికి శ్రీ శ్రీ సద్గురు సారేశ్వర స్వామి బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బండి గోపాలకృష్ణ, ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి నర్సింలు ముదిరాజ్, గజగట్లపల్లి ముదిరాజ్ సంఘం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ముదిరాజుల ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు.



**ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో**

## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత స్థాయి కార్యకర్తల సమావేశం



**నార్సింగి మే 07 జనం సాక్షి :**
చేగుంట, నార్సింగి మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల విస్తృత స్థాయి సమావేశం ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్టీని గ్రామ, మండల స్థాయిలో బలపర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలకు ప్రచారం కల్పించాలని, పథకాలను ప్రజలలో తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. పార్టీకి కార్యకర్తలే బల మని, ఐక్యతతో అందరూ ముందుకు సాగాలని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అన్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికలలో పార్టీని విజయపథంలో నడపాలని, పార్టీ పటిష్టానికి కృషి చేయాలన్న సంకల్పం గల కార్యకర్తలు, నాయకుల కు గ్రామ, మండల కమిటీలలో అవకాశం కల్పించాలని సూచించారు. అనంతరం పార్టీ మండల, గ్రామ అధ్యక్షుల పదవులకు ఆసక్తి గల కార్యకర్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండల అధ్యక్షుని పదవి కొరకు నార్సింగి నుంచి నలుగురు దరఖాస్తు చేసారు. ఈ కార్యక్రమంలో ఇరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**- బైక్ ర్యాలీ ప్రారంభించిన తోపాజీ అనంత కిషన్**



**సంగారెడ్డి టౌన్ మే 7 (జనం సాక్షి) :**
ఆర్యవైశ్యుల కుల దైవం సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌తో పాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఐబీ నుంచి అమ్మవారి దేవాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వాసవి మాతకు పంచామృతాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను చేశారు. మహిళలు లలిత సహస్రపారాధన చదివి కుంకుమార్చనలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు ఆమెటి పాండయ్య, కార్యదర్శి ఇల్లింతల రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తోపాజి హరీష్, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొలతల మేరకు కూలీ పనులు చేపట్టాలి

**ఎంపిడివో సుధాకర్**



**ఝరాసంగం, మే 7(జనం సాక్షి):**
కొలతల మేర ఉపాధి హామీ పనులు చేపడుతే రోజు వారి కూలీ రూ, 307 వరకు వస్తాయని స్థానిక ఎంపిడివో సుధాకర్ అన్నారు. మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను ఆయన బుధవారం పరిశీలించారు. కూలీ పనులకు వచ్చి నామమాత్రంగా పనులు చేసి వెళ్తే అనుకున్నంత మేర కూలీ డబ్బులు రావన్నారు. ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేస్తే మంచి కూలీ డబ్బులు వస్తాయన్నారు. ఉపాధి హామీ పనులపై కూలీలకు వివరించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.ఆయన వెంటా ఎపివో రాజ్కుమార్, సిబ్బంది ఉన్నారు.

## అంతర్జాల మోసాల పట్ల అప్రమత్తం

**- ఎస్సై చెల్లా రాజశేఖర్**




**న్యాల్ కల్, మే 07, (జనం సాక్షి) :**
అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తాం, మీకు లాటరీ దక్కింది, మీరు కొంత నగదు చెల్లిస్తే పది రెట్లు అదనంగా ఆదాయం లభించనుంది అంటూ.. అంతర్జాలం (ఆన్ లైన్) మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హదునూర్ ఎస్సై చెల్లా రాజశేఖర్ సూచించారు. బుధవారం న్యాల్ కల్ లోని మాడి వాళ్ చౌక్ ప్రధాన కూడలి వద్దకు చేరుకున్న పలువురికి అంతర్జాల మోసాల పట్ల అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా వచ్చే కాల్స్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏమాత్రం అనుమానం వచ్చిన స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పలువురు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వేణుగోపాల స్వామి కల్యాణం

**శివ్వంపేట మే 7 జనంసాక్షి:**
మండలంలోని దొంతి గ్రామంలో ఉన్న అతిపురాతమైన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఇటీవల వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగానే బుధవారం వేణుగోపాల స్వామి కళ్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రాల సాక్షిగా స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అమరేందర్ రెడ్డి, అరుణ రెడ్డి, సంజయ్ రెడ్డి, ఆలయ ప్రత్యేక పూజారి గోపాల కృష్ణ శర్మ, అర్చకులు ప్రశాంత్ పాండే, గ్రామస్తులు వివిధ ప్రాంతాల వచ్చిన భక్తులు పాల్గొన్నారు.





# సమీక్ష సమావేశంలో మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి

**చేర్యాల మే 07 (జనంసాక్షి) :** సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరితో పలు అభివృద్ధి అంశాల సమీక్షలో మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పాల్గొని చేర్యాల, మద్దూరు మండలాలకు కావల్సిన నిధుల గురించి సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.

# ఇంట్లో నిద్రిస్తుండగా నగదు, మొబైల్ చోరీ

**రేవల్లి, మే 7 (జనంసాక్షి)**

గోపాల్ పేట్ మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన ఏశమోని అర్జునయ్య తండ్రి వెంకటయ్య (48), కులం తెలుగు, వృత్తి వ్యవసాయం, వేసవి కాలం అయినందున మెయిన్ డోర్ తలుపు దగ్గర భోజనానంతరం పడుకోగా, అర్ధరాత్రి 12 :30 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అర్జునయ్య పక్కల ఉన్న తన ఫోను, అదేవిధంగా 5000/- దొంగిలించారు. అర్జునయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# ఘనంగా వాసవి జయంతి వేడుకలు



**మల్దకల్ మే 7(జనంసాక్షి)**

ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు బుధవారం మల్దకల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మల్దకల్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాదామి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఇల్లూరు నాగరాజు ఆధ్వర్యంలో అర్చకులు రవి అమ్మవారికి 108 కలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన నివేదన మహా మంగళహారతి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఆపరేషన్ సింధూర్ విజయం కోరుతూ పూజలు

**- బిజెపి నాయకులు**

**వనపర్తి బ్యూరో మే 07 జనంసాక్షి**

ఆపరేషన్ సింధూర్ విజయం కోరుతూ బిజెపి నాయకులు పూజలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమై ప్రపంచానికి ఒక మార్గదర్శి సైనిక చర్యగా నిలిచిపోవాలని కోరుకుంటూ వనపర్తి పట్టణంలోని చింతల ఆంజనేయస్వామి దేవాలయంలో వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జెడ్పి మాజీ చైర్పర్సన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు శ్రీశైలం, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, కాటమోని కృష్ణ గౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## వాసవి మాత జయంతి వేడుకల్లో

# ఎంపీ, ఎమ్మెల్యే, టీజీఐఐసీ చైర్మన్





**సదాశివపేట మే 7 (జనం సాక్షి)**

సదాశివపేటలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవి మాత జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టిజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని శోభయామానంగా అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం మహిళలచే పట్టణ పుర వీధుల గుండా కళాశాల ఊరేగింపు నిర్వహించి, ఆలయంలో మహిళచే సామూహిక కుంకుమార్చన ,లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అనుముల సాయిరాజ్ గుప్తా, కార్యదర్శి మల్లికార్జున్ శంకర్ గుప్తా, కోశాధికారి పారిశం బిక్షపతి గుప్తా, గౌరవాధ్యక్షుడు కోడూరి అంజయ్య గుప్తా, ఉపాధ్యక్షులు డిడిగే వినోద్ గుప్తా, ర్యాగళ్ల అశోక్ గుప్తా, మాడిశెట్టి శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి ఆహుతైన బోర్ కేబుల్, పైపు లైన్లు



**రేవల్లి, మే 7 (జనంసాక్షి)**

గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన బొగ్గు కుర్మయ్య, కావలి బాలయ్య, లంబాడి బాల్య, సంఘం కృష్ణయ్య, నాగిశెట్టి నరసింహ అనే రైతుల పొలాల్లో గుర్తుతెలి యని వ్యక్తులు వరి కొయ్యలకు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో బోర్ కేబుల్, కేసింగ్ పైపు, వరి చేనుకు నీళ్ళ కోసం భూమిపై పరిచిన 600 ఫీట్ల పైపు లైన్ అగ్ని ప్రమాదం జరిగి కాలిపోయిందని రైతులు తెలిపారు. దాదాపు పది ఎకరాలలో ఉన్న వరి గడ్డి, బోర్ల కేసింగ్ లు, బోర్ కేబుల్ పైపులు అన్ని కాలి రూ.50 వేల నష్టం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**రేవల్లి, మే 07 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని తాడిపర్తి గ్రామానికి చెందిన యాదగిరి చిన్న రాములు (61), వృత్తి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ ఉంటారు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో తాగిన మైకంలో చేపల వేటకు పోయి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. సాయంత్రం అయినా తిరిగి రాకపోయేసరికి గ్రామ సమీపంలో ఉన్న లక్ష్మీ సముద్రం చెరువులో వెతకగా, మృతుడు చిన్న రాములు చేపల వల చుట్టుకొని చనిపోయి ఉన్నాడు. కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పెట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# వడ్ల కొనుగోలులో ప్రభుత్వం విఫలం

**సీఎం జిల్లాలో రైతుల కష్టాలు**

**రైతులను ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లు**

**బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**



**మాగనూర్ మే 7 (జనం సాక్షి):**

వరి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాగనూర్ ఉమ్మడి మండల అద్యక్షుడు నల్లే నర్సప్ప అన్నారు. గన్ని బ్యాగుల కొరత ధాన్యం తరలింపులో రైతులు అవస్థలు పడుతున్నా ఎవ్వరు పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులను బెదిరిస్తు న్న లారీల కాంట్రాక్టర్ సీఎం స్థాయి పరిచయాలు ఉన్నాయని బెదిరింపులకు దిగడం విచారకరమని అన్నారు. రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో లేక, పండించిన ధాన్యం అమ్మటానికి మిలర్ల నుండి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి సొంత జిల్లాలో రైతులు గన్ని బస్తాల కోసం రొడ్లెక్కే పరిస్థితి రావడం అత్యంత దారుణమన్నారు. ఒక పక్క రైతులు పండించిన పంటలను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే కనీసం సమస్యను పరిష్కరించే ధ్యాస ప్రజా పాలన ఎమ్మెల్యేకు అధికారులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఓట్లప్పుడే రైతులు,ప్రజలు గుర్తొస్తరా అంటూ ప్రశ్నించారు.ప్రజల పాలన అంటూ నిరంతరం ఆర్భాటాలు చేయడం తప్ప ప్రజా,రైతు సమస్యలు పరిష్కరించే సోయి ప్రభుత్వానికి లేదన్నారు. తక్షణమే రైతులకు గన్ని బస్తాలు అందుబాటులో ఉంచి,రైతులను ఇబ్బం దులు పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకొని వడ్ల లోడ్‌లను దించుకొవాలని డిమాండ్ చేశారు.

# చారకొండలో ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు

**చారకొండ, మే 7 (జనంసాక్షి)**

ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన వాసవిమాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి పద్మావతి వేంకటేశ్వర ఆలయంలో మహిళలు ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా వాసవిమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనిత, విజయలక్ష్మి, వరలక్ష్మి, సంతు, నర్మద, నిర్మల, గీతా, వైష్ణవి, వనజ, దివ్య, శ్వేత, సంధ్య, పావని, జ్యోతి, మల్లేశ్వరి, శివలీల, శోభ తదితరులు పాల్గొన్నారు.



# కర్రెమ్మ,సవరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

మల్దకల్ మే 7 (జనంసాక్షి)
మండల పరిధిలోని అమరవాయి గ్రామంలోని గ్రామదేవత కర్రెమ్మ, సవరమ్మ దేవర సందర్భంగా బుధవారం అమ్మవారిని దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతర అమరవాయి గ్రామంలో నాయకుడు తిమ్మారెడ్డి ఇంట్లో దేవర సందర్భంగా ఎమ్మెల్యే నాయకులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి గ్రామ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామంపై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంట్లో దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది. గ్రామదేవతలు ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, నాయకులు తూంకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిమ్మారెడ్డి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ సక్సెస్

- భారత సైనిక దళాలకు అభినందనలు
- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



వనపర్తి బ్యూరో మే 07 జనంసాక్షి
పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ పిఓకేలో ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను బుధవారం భారత సైనిక దళం ఆపరేషన్ సిందూర్ పేరా మెరుపు దాడి చేసి ధ్వంసం చేసింది. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకార చర్య గా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ భారతమాత నుదుటిన చెరగని సింధూరంగా మిగిలిపోతుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. కేవలం 25 నిమిషాల్లో 25 మిస్సయిల్స్ ను ప్రయోగించి ఉగ్రవాద స్థావరాలను నామరూపాలు లేకుండా చేయడం గర్వకారణమన్నారు. ఇలాంటి సమయాలలో రాజకీయాలకు తావివ్వకుండా దేశ భద్రతనే దృష్టిలో ఉంచుకొని భారతీ యులంతా సంఘటితం అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాల మహిళా సైనికులకు, సైనికులకు, ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలియజేశారు.

# ఉగ్రవాద స్థావరాలపై సైన్యం దాడికి కాంగ్రెస్ శ్రేణుల మద్దతు

మక్తల్, మే 7 (జనంసాక్షి)
పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత సైన్యం పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై జరిపిన 'ఆపరేషన్ సింధూర్'కు మక్తల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పిలుపు మేరకు కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ వరకు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.

'జై జవాన్, జై భారత్' అంటూ నినాదాలు చేస్తూ భారత సైన్యానికి తమ మద్దతును తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడుతూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని నిర్మూలించాల్సిందేనని అన్నారు.



'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భారత సైన్యం ధైర్యసాహసాలను కొనియాడారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతం చేసేంతవరకు ఈ పోరాటం కొనసాగాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి మోడీ తోనే సాధ్యం

- వార్డులో పర్యటిస్తున్న బిజెపి నాయకులు

వనపర్తి బ్యూరో మే 07 జనంసాక్షి
భారత దేశ అభివృద్ధి ఒక్క మోడీ వల్లే సాధ్యమని,వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ,జడ్పి మాజీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు ఏ రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 2వ రోజు ఉదయం మార్నింగ్ వాక్ చేస్తూ వనపర్తి పట్టణం 2వ వార్డుకు సంబంధించిన కమ్మరి వీది, నడిమి గెరి, రజక వీది, బ్రాహ్మణ వీధులలో ఇంటింటి పర్యటన చేస్తూ వార్డులో ఉంటున్న బిజెపి సీనియర్ నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరుస్తూ వార్డులో ఉన్న సమస్యలను బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ,జడ్పి మాజీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి ప్రజలు నుంచి తెలుసున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని,ఏ ఇంటి తలుపు తట్టిన కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి ఓటు వేస్తే,ఇచ్చిన హామీల మాటను నెరవేర్చ పోగ రాష్ట్రాన్ని మరింత అప్పులపాలు చేశారని విమర్శిస్తున్నారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ద్వారా ప్రజలకు, సన్న బియ్యం వస్తున్నాయని, చేతి వృతుల వారికి మంచి సబ్సిడీతో రుణాలు



, పీఎం విశ్వకర్మ ద్వారా మా వార్డులో చాలా మందికి ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి 1 లక్ష లోను కూడా ఇవ్వడం జరిగిందని వార్డులోని ప్రజలు వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మాజీ జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి పట్టణ ఇన్చార్జ్ బి శ్రీశైలం, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమోణి కృష్ణ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్, రెండవ వార్డ్ ఇంచార్జ్ అలివేలమ్మ, కేశవాచారి, కూన శ్రీకాంత్, దాసరాజుల చంద్రశేఖర్, కొండన్న, ఓబీసీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తారి పవన్ పాల్గొన్నారు.